ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

# 'యూరప్ బెలారూస్‌లో నాణ్యమైన వైద్య విద్య'

**కరెన్సీనగర్(విజయవాడ), న్యూస్‌టుడే:** 'యూరప్‌లోని బెలారూస్ గోమెల్ స్టేట్ మెడిసిన్ యూనివర్సిటీలో ఎంబీబీఎస్ విద్య పేద, మధ్యతరగతి వర్గాలకు అందుబాటులో ఉంది. ఆరేళ్ల కోర్సుకు కేవలం రూ.24 లక్షలు ఫీజుతో వైద్య పట్టా పొందవచ్చు. అని యూనివర్సిటీ ప్రతినిధి మర్యానా పైద్రాంక పేర్కొన్నారు. 1990లో స్థాపించిన విశ్వవిద్యాలయంలో 26 దేశాలకు చెందిన విద్యార్థులు వైద్య విద్యను అభ్యసించారని, 370 మంది ప్రొఫెసర్లు 33 స్పెషాలిటీస్‌లో బోధన అందించడం జరుగుతోందన్నారు. బుధవారం హెల్త్ వర్సిటీ సమీపంలోని ఓ హోటల్‌లో బెలారూస్ యూనివర్సిటీ ప్రతినిధులు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మర్యానా పైద్రాంక మాట్లాడుతూ ఇండియాలో ప్రతీ 1700 మంది జనాభాకు ఒక వైద్యులుంటే, బెలారూస్‌లో ప్రతీ 220 మందికి ఒక డాక్టర్ వైద్య సేవలు అందిస్తారన్నారు. మెడికో అబ్రాడ్ ద్వారా గత 14 ఏళ్లుగా 2 వేల మంది విద్యార్థులకు ఎంబీబీఎస్ పట్టాలు అందేట్లు చేశామని సీఈవో వి.ఆర్.రామ్ చెప్పారు. బెలారూస్‌లో విద్యార్థులకు పటిష్ఠ భద్రత, మెరుగైన హాస్టల్ వసతి, ప్రతీ 10 మందికి ప్రత్యేక బోధన సిబ్బంది సౌకర్యాలున్నాయన్నారు. దేశంలోని ప్రధాన నగరాల్లో విద్యార్థులకు యూనివర్సిటీపై అవగాహన తీసుకొచ్చామని, దేశంలోని అన్ని ప్రాంతాల కంటే ఆంధ్రప్రాంతం నుంచే విద్యార్థులు బెలారూస్‌కు వెళుతున్నారన్నారు.

21-July-2016, Thursday
Event of Medico Abroad, Hyderabad, India